## ఒమన్ సుల్తానత్ కు విదేశాంగ శాఖ మరియు ప్రవాసీ భారతీయ వ్యవహారాల శాఖ మంత్రి అధికార పర్యటన

ఫిబ్రవరి 16, 2015

ఒమన్ విదేశాంగ మంత్రి హిస్ ఎక్సెలెంసి యొసుఫ్ బిన్ ఆలావి బిన్ అబ్దుల్లా ఆహ్వానం మేరకు గౌరవనీయులైన విదేశాంగ శాఖ మరియు ప్రవాసీ భారతీయ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ ఒమన్ సుల్తానత్ కు 17-18 ఫిబ్రవరి, 2015 లలో అధికార పర్యటన పై వెళ్లనున్నారు. ఇంత క్రితం ఫిబ్రవరి మరియు జూన్ 2014 లో విదేశాంగ వ్యవహారాలు చూస్తున్న ఒమన్ మంత్రి భారత్ లో పర్యటించారు.

ఇరు ప్రజల మధ్య విస్తృత సంబంధాలు మరియు చారిత్రాత్మక ఆర్థిక మరియు సాంస్కృతిక రాకపోకల ఆధారముతో, భారత్ మరియు ఒమన్ దగ్గరి మరియు స్నేహపూర్వక సంబంధాలు కలిగివున్నవి. 2013-14 లో US$ 5.7 బిలియన్ల కు పైగా ద్వైపాక్షిక వ్యాపారముతో ఒమన్ భారత్ కు గల్ఫ్ ప్రాంతములో ఓ ముఖ్యమైన వ్యాపార భాగస్వామిగా నిలిచింది. ఒమన్ యొక్క శ్రేయస్సు మరియు అభివృద్ధి కై 700,000 లకు పైగా అక్కడ వున్న ప్రవాసీ భారతీయ సమూహం చేస్తున్న, అందరూ గుర్తించిన మరియు మెచ్చుకొంటున్న, సేవలు, బలమైన మరియు పరస్పర లాభదాయకమైన ద్వైపాక్షిక బంధాలకు ఓ ముఖ్యమైన స్తంభము.

రాబోయే ఈ పర్యటనలో, ఇరు పక్షాలు ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు పరస్పర ఆసక్తి కలిగిన ఇతర విషయాలపై చర్చలు జరుపుతారు. 7 మిలియన్లకు పైగా భారతీయులు నివశిస్తున్న గల్ఫ్ ప్రాంతము యొక్క భద్రత మరియు స్థిరత భారత్ కు చాలా ముఖ్యం. గల్ఫ్ దేశాల నుండి 2/3 వ వంతు భారత్ ముడి చమురు అవసరాలు వస్తున్నాయి మరియు భారత్ విశ్వ వాణిజ్యములో 4 వ వంతు వాణిజ్యం జరుగుతున్న ఈ ప్రాంతము భారత్ కు పెద్ద ప్రాంతీయ వాణిజ్య బ్లాక్.

న్యూ ఢిల్లీ

ఫిబ్రవరి 16, 2015